ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 26 | జూన్ | 2025 | పేజీలు: 6



# జిల్లాలో పర్యటించనున్న మంత్రులు





## ఏర్పాట్లు చేసిన అధికారులు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లాకు చెందిన కార్మిక, గనుల శాఖా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రుల హెూదాలో తొలిసారి గురువారం ఆదిలాబాద్ జిల్లాకు రానున్నారు. ఈ మంత్రుల పర్యటన సందర్భంగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 6 గంటల కు హైదరాబాదు నుండి బయలుదేరి 11 గంటల కు ఆదిలాబాద్ చేరుకుంటారు. అదిలాబాదులో జిల్లా పరిషత్ సమావేశాలకు హాలిలో 11 గంటలకు జరిగే అభివృద్ధి సంక్షేమ పథకాలపై నిర్వహించే సమీక్ష సమావేశంలో వారు పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3.10 గంటలకు జిల్లా కేంద్రంలో 1.40 కోట్లతో నిర్మించి న కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభిస్తారు.

మిగతా 2లో..

### విజయ వంతం చేయండి

నేడు ఆదిలాబాద్ జిల్లాకు ఇద్దరు మంత్రులు వస్తున్న సందర్భంగా వారి పర్యటనను విజయవంతం చేయాలని అదిలా బాద్, బోథ్ అసెంబ్లీ నియోజ కవర్గాల ఇన్చార్జీలు కంది శ్రీని వాసరెడ్డి, ఆడె గజంధర్ లు కోరారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి, బోథ్ నియోజక వర్గం ఇంచార్జి ఆడే గజెందర్ లు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో మావల, నేరడిగొండ టోల్ ప్లాజా వద్ద భారీ బైక్ ర్యాలీ తో వారికి ఘన స్వాగతం పలకను న్నట్టు వారు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు గురువారం ఉదయం 9-30 వరకు పెద్ద ఎత్తున మావల బైపాస్ వద్దకు, నేరడి గొండ టోల్ గేట్ వద్ద కు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

## పిఎసి సమావేశంలో పాల్గొన్న

# ఖానాపూర్ ఎమ్మెల్యే

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకపత్రం అందుకున్న వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):**



హైదరాబాదులోని గాంధీ భవన్‌లో జరిగిన టీపీసీసీ, పీఏసి సమావేశంలో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవ హారాల ఇంచార్జీ మీనాక్షి నట రాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శిగా నియామక పత్రం అందు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారి టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పా ర్టీనీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలి పారు. స్థానిక సంస్థల ఎన్నికల లో గెలుపే లక్ష్యంగా పని చేస్తా నని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేలు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు సభ్యులు ఉన్నారు.

# రైతులకు బాసటగా రైతు భరోసా



### జిల్లాలో రూ.268.85 కోట్లు రైతుల ఖాతాల్లోకి కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్25 ( ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా నిర్మల్ జిల్లాలో ఇప్పటివరకు రూ.268.85 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లోకి జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం నాటికి జిల్లాలోని 1,88,599 మంది రైతుల ఖాతాల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబీటి) విధానంలో నిధులు చేరినట్లు వెల్లడించారు. వర్షాకాలం పంటల సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి నిధులు అందడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల ఆర్థిక భద్రత పెంచడం, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపర్చడం రైతు భరోసా లక్ష్యమని వివరించారు. పెట్టుబడి భారం తగ్గడంతో రైతులకు మేలు జరుగుతోందన్నారు. చివరి గుంట భూమి ఉన్న రైతుకు కూడా ఈ పథకం ప్రయోజనం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టంచేశారు.

## పూర్తి సంసిద్ధంగా జిల్లా

# విపత్తు నిర్వహణ బృందం

- జిల్లాలో 20 మంది సిబ్బందితో పటిష్టంగా విపత్తు నిర్వహణ
- వరదలు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసరంగా స్పందించేందుకు డిడిఆర్ఎఫ్ బృందం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2



## జిల్లాలో పర్యటించనున్న మంత్రులు

మొదటి పేజీ తరువాయి...

అనంతరం సాయంత్రం 4 గంట లకు తల మడుగు మండలంలో రూ 1.5 6 కోట్ల నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన ము ను ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు బీల మండలంలో చ ప్పర్ల గ్రామంలో జిల్లా పరిషత్ బాయ్స్ హాస్టల్ భవణ నిర్మా ణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతపురం సాయంత్రం 6 గంటలకు తిరిగి జిల్లా కేంద్రం లోని పెన్ గంగా గెస్ట్ హౌస్ చే రుకుంటారు. రాత్రంతా అక్కడే బస చేస్తారు. మరో ప్రతి రోజు 27న జిల్లా కేంద్రంలోని మావల అర్బన్ పార్క్ లో వన మహో త్సవం లో పాల్గొని మొక్కలు నాటుతారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన కూడా చేస్తారు. అనంతరం ఇ క్కడి నుండి ఉట్నూర్ కు బ యలు దేరుతారు. ఉట్నూర్ లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తా రు. అనంతరం 11 గంటలకు ఆదివాసి సంఘాల నాయకు లతో ఏర్పాటు చేసిన సమావే శంలో పాల్గొంటారు.

## విజయ వంతం చేయండి

మొదటి పేజీ తరువాయి...

కొన సాగే ర్యాలీలో జిల్లాలోని కాంగ్రె స్ పార్టీ , కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయ కులు, కార్య కర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలని వారు విజ్ఞప్తి చేసారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ

**మాజీ ఎంపిటిసి కొడప మారుతి.**



**వాంకిడి, జూన్ 25 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం గ్రామపంచాయతీ డొడ్డిగూడ గుర్నులే నారాయణ ఆదేశాల మేరకు వాంకిడి మండలోని డొడ్డీగూడ గ్రామపంచాయతీ తొలి విడతలో మంజూరైన 5 మంది లబ్ధిదారులకు మంజూరు అందజేసి అనం తరం లబ్ధిదారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రజా ప్రభుత్వానికి ఏళ్ల కాలం రుణపడి ఉంటాము అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ కొడప మారుతి డొడ్డీగూడ కాంగ్రెస్, తాజా మాజీ ఉప సర్పంచ్ కుంరం మారుతి, గ్రామ పటేల్ కుంరం లేదు, కొమరం భీంరావు, గేడం భీము, కొమరందెల, గ్రామ కార్యదర్శి రమాదేవి, కామతి ఉమాజీ , కరోబారి ఉమేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద పెళ్లికి ఆర్థిక సహాయం



**ఖానాపూర్ జూన్ 25( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలోని 11వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నటు నిరుపేద కుటుంబానికి చెందిన ప్రేమ్ సింగ్ కృపా కౌర్ దంపతుల కుమార్తె వివాహము ఆర్థిక సహాయంగా 50 కేజీ ల బియ్యంకొంత నగదును కుటుంబ సభ్యులకు అందజేసిన ఖానాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అందజేశారు మాట్లాడుతూ ఎవరైనా నిరుపేద కుటుంబాలకు కార్యక్రమంలోకె ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ భూమి రవి కుమార్ వేల్పుల కమల్ రాజ్ తిరుమల్ రావు, కేండ నారాయణ తదితరులుఉన్నారు నిరుపేదలకు సహాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సత్యం తెలిపారు.

# పూర్తి సంసిద్ధంగా జిల్లా విపత్తు నిర్వహణ బృందం

- జిల్లాలో 20 మంది సిబ్బందితో పటిష్టంగా విపత్తు నిర్వహణ
- వరదలు, అగ్ని ప్రమాదాలు, రో డ్డు ప్రమాదాల సమయంలో అ త్యవసరంగా స్పందించేందుకు డిడిఆర్ఎఫ్ బృందం
- అత్యాధునిక పరికరాలతో, డి డిఆర్ఎఫ్ పరికరాలను పూజ చేసి ప్రారంభించిన ఎస్పీ
- సాత్నాల ప్రాజెక్టులో బృంద స భ్యులతో శిక్షణలో పాల్గొని సి బ్బందికి సూచనలు ఇచ్చిన ఎస్పీ
- రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగానే డిడిఆర్ఎఫ్ బృందం సిద్ధం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):** రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తు చర్యలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ దూర దృష్టి తో, జిల్లాలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చే సుకోకుండా ఒకవేళ చోటు చే సుకున్న ఎడల ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా కాపాడడానికి జిల్లా విపత్తు ని ర్వాహణ బృందం (డిస్ట్రిక్ట్ డి జాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 20 మంది పోలీసు సిబ్బందితో ప క్కా ప్రణాళికతో పటిష్టంగా ఉం దని తెలిపారు. బుదవారం స్థా నిక సాత్నాల ప్రాజెక్టు వద్దజిల్లా పోలీసు అధికారులతో విపత్తు నిర్వహణ బృందంతో జిల్లా ఎ స్పీ పరికరాలకు పూజా కార్యక్ర మాలు నిర్వహించి ప్రారంభిం చారు. తదుపరి బోటు లో ప్ర యాణించి శిక్షణ సిబ్బందికి ప్ర త్యేకంగా సూచనలు ఇచ్చి అ త్యవసర సమయంలో వెంటనే స్పందించేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ ఈ విపత్తు నిర్వహణ బృందం జిల్లాలో ఒక రిజర్వ్ స బ్ ఇన్స్పెక్టర్ స్థాయి ఆధ్వర్యం లో 20 మంది పోలీసు సిబ్బం దితో శిక్షణ పూర్తి అయి, ఎలాం టి విపత్తులనైనా ఎదుర్కోవడా నికి సంసిద్ధంగా ఉందని తెలి పారు. ముఖ్యంగా వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో వరదలు సం భవించినప్పుడు, అగ్ని ప్రమా దాలు సంభవించినప్పుడు, రో డ్లపై చెట్లు విరిగిపడ్డ సమయం లో ట్రాఫిక్ అంతరాయం కలగ కుండా తమదైన శైలిలో వ్యవ హరిస్తూ ప్రజలకు పోలీసులు మీకు ఉన్నాం అంటూలి రక్షణ కల్పిస్తామని తెలిపారు. ము ఖ్యంగా ఇల్లు కూలిపోయిన సందర్భంలో ఎలాంటి తుఫా నులు, సుడి గాలులు సంభ వించినా, రోడ్డు స్తంభించి పో యినప్పుడు చెట్లు విరిగిపడ్డ ప్పుడు ఈ బృందం ఆస్తి నష్టం రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలను చేపడుతుంద ని తెలిపారు. ఈ డి డి ఆర్ ఎఫ్ బృందం వద్ద రెస్క్యూ బో టు, మోటార్ మిషన్, మెడికల్ స్ట్రెక్చర్, లైఫ్ జాకెట్స్, లైఫ్ బా య్స్, వుడ్ కట్టర్స్ మిషన్ లాం టివి అందుబాటులో ఉంటా యని తెలిపారు. ప్రజలకు ఆ పత్కాల సమయంలో ప్రాణ న ష్టం ఆస్తి నష్టం సంభ వించకుం డా జిల్లా పోలీసుల ద్వారా ప్ర త్యేకంగా ఈ బృందం 24 గంట లు అందుబాటులో ఉంటుంద ని తెలిపారు. ఈ బృందం హైద రాబాద్ నందు వారం రోజులు పాటు శిక్షణ తీసుకొని అత్యవ సరంగా స్పందిస్తుందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు డి సాయి నాథ్, కె ఫణిదర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్ర శేఖర్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రాకేష్, డి డిఆర్ఎఫ్ బృందం సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## పీడీఎస్ రైస్ తరలిస్తున్న నిందితుడి అరెస్ట్

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**

**పిడిఎస్ రైస్ ను బ్రాండెడ్ రైస్ బ్యాగులు నింపుతూ ప్రజలను మోసం చేస్తున్న కేసులో ఇద్దరు నిందితులు రిమాండ్**

**ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

**నిందితుడి వద్ద నుండి 50 కిలోల రాయితీ బియ్యం స్వాధీనం**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):** వీడియోస్ బియ్యం తరలిస్తున్న నిందితురుడిని అరెస్టు చేసినట్లు అదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి తెలిపారు మంగళవారం పిడిఎస్ రైస్ ను బ్రాండెడ్ రైస్ బ్యాగులు నిప్పుతూ ప్రజలను మోసం చేస్తున్న కేసులో ఇద్దరు నిందితులకు అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఆ యన పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నిందితుడు వద్ద నుంచి 50 కిలోల రాయితీ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ బియ్యాన్ని అ క్రమార్కులు అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలకు మోసం చేస్తున్న ఘటనలో ఆది లాబాద్ జిల్లా కేంద్రానికి సంబంధించిన ఒకరు షేక్ అస్లాం చిలు కూరి లక్ష్మీ నగ ర్ కి చెందిన వ్యక్తి వ ద్దనుండి 3 బ్యాగుల్లో 50 కిలో ల రాయితీ బియ్యాన్ని స్వాధీ నం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా మంగళవారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో ఇద్దరు నింది తులను బుధవారం రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపా రు. గూగుల్ వారు రాజేశ్వర్, షేక్ అ యుబ్ ఇరువురు శివాజీ చౌక్ లో నిత్యం బ్రాండెడ్ రైస్ బ్యాగుల్లో రాయితీ బియ్యాన్ని నింపి ప్రజలను మోస గిస్తున్నా రని వివరించారు.

## జైనథ్‌లో రైతు భరోసా సంబురాలు



**ఆదిలాబాద్ జూన్ 25,( ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా జైనథ్ రైతు వేదికలో కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు జరుపుకు న్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు భరోసా ద్వారా రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రజా ప్రభుత్వ నిర్ణయాన్ని ఆశిస్తూ బుధవారం రైతు భరోసా సంబరాలను అదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా జైనథ్ మండల మార్కె ట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతలో జమ చేసిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను ప్రారంభించినప్పటి నుంచి వర్షం పడుతుందని ప్రకృతి కూడా రైతులకు సహకరిం చిదని, ఈ రోజు కూడ వర్షం పడిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 20617 కోట్లు రై తు భరోసా 12,682 కోట్లు రై తు భరోసా వానకాలం 9000 కోట్లు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం 16,691 కోట్లు, ధాన్యం కొనుగోలు సన్నాలకు బోనస్ కోసం 43,835 కోట్లు, రైతు బీమా కి 200 వంద81 కోట్లు, పంట నష్టపరిహారం కో సం రూపాయలు 260 కోట్లు, కేటాయించడం జరిగిందన్నా రు. ప్రతిపక్షాలు కేవలం రైతులను తప్పుదోవ పట్టిస్తూ, రాజకీయాల పబ్బం గడపు కోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. రైతు భరోసా నిధులను విడుదల చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, అదిలాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూ రి అశోక్ రెడ్డి, ఎండోమెంట్ చై ర్మన్ అడ్డి రుకేష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం జ గదీశ్ రెడ్డి, సింగిరెడ్డి రాంరెడ్డి కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు, ఎల్మ రాంరెడ్డి మార్కె ట్ కమిటీ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలన మన అందరి బాధ్యత






- రౌడీ షీటర్ల పై ఉక్కు పాదం మోపాలి
- ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించాలి
- నెలవారి క్రైమ్ రివ్యూ సమావేశంలో
- జిల్లా ఎస్పీ డా:జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 25 (ప్రజాజ్యోతి ):** గంజాయి నిర్మూలన అందరి బాధ్యత అని రౌడీషీటర్ల పై ఉక్కు పాదం మోపాలని ఆన్లైన్ బెట్టింగ్ నేరాలపై అవగాహన కల్పించాలని నెలవారి నేరాల సమీక్ష సమావేశం నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అధికారులతో జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు జిల్లాలో ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నా రు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరిత గతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని అన్నారు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో ఉండాలని సూచించారు. అత్యాచార, పొక్సో కేసుల లో ధర్యాప్తును వేగవంత చేయాలని, నిర్ణిత గడువులో దోషులను న్యాయస్థానం ముందు ఉంచాలని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని తెలిపారు. ఈ కేసులు చేదించేం దుకు సర్కిల్ పరిధిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ఉక్కుపాదంతో ముందడుగు వేయాలని, జిల్లాలో గంజాయి సరఫరా మరియు వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవాలనిమిషన్ గంజా గస్తీ ప్రోగ్రాంను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలు మాదక ద్రవ్యాల సంబంధిత అనుమానాస్పద కార్యకలాపాలను గమనించినప్పుడు వెంటనే 8712659599 నంబర్కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.మాదక ద్రవ్యాల వలలో యువత పడకుండా రక్షించడమే తమ శాఖ లక్ష్యంగా భావించాలన్నారు. జిల్లాలో నేరాల సంఖ్యను తగ్గించేందుకు, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న రౌడీ షీటర్లను ముందస్తుగా గమనించి వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక నిఘా అవసరమని జిల్లా ఎస్పీ డా. జానకి శర్మిల అధికారులను ఆదేశించారు . ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యా సంస్థలలో అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేస్తూ, మద్యం తాగి వాహనాలను నడిపే వాహన దారీలపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏ.ఎస్పీ అవినాష్ కుమార్ రాజేష్ మీన ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి ఖానాపూర్, నైలు భైంసా రూరల్, గోపీనాథ్ భైంసా టౌన్, గోవర్ధన్ రెడ్డి సోన్, ప్రవీణ్ కుమార్ నిర్మల్ టౌన్, కృష్ణ నిర్మల్ రూరల్, మల్లేష్ ముధోల్ ,సమ్మయ్య డి ఎస్ బి, ఆర్ ఐ లు రామ క్రిష్ణ, రమేష్, అన్ని స్టేషన్ల ఎస్హెచ్ఓలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 25 ( ప్రజాజ్యోతి ) :** జిల్లాలో వర్షాకాలంలో వ్యాపించే కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు వైద్యశాఖ పటిష్ట చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో జిల్లా వైద్యాధి కారులతో సమావేశం నిర్వహించిన ఆయన, కాలానుగుణ వ్యాధుల నివారణ, టిబి వ్యాధి నిర్మూలన తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఉన్నందున ముందుగానే ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడినన్ని వ్యాధి నిర్ధారణ కిట్లు, ఔషధాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. టిబి వ్యాధిని నిర్మూలించేందుకు టిబి ముక్త భారత్ కార్యక్రమం పరిధిలో అధికారులు పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఆదేశించారు. టిబి బాధితులకు సమయానికి వైద్య సేవలు అందించి, వారిని ఆరోగ్యవంతులుగా మార్చాల్సిన బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, డి.సి.ఎచ్ డా. సురేష్, వైద్య శాఖ అధికారులు రవీందర్, రాజా రమేష్, ఆశిష్ రెడ్డి, బోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ...ఒక చీకటి యుగం

**అధికారం కోసమే ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ ప్రకటించారు**
**ఎమర్జెన్సీ హీరోలకు నివాళులు**
**ముధోల్ శాసన సభ్యులు పవార్ రామరావు పటేల్**
**నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథోడ్**
**స్టేట్ స్పోక్ పర్సన్ సంగప్ప**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజాజ్యోతి):** భారత దేశంలో అత్యవసర పరిస్థితి 1975 నుండి 1977 వరకు 21 నెలల కాలం అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశ వ్యాప్తంగా అత్యవసర పరి స్థితి ప్రకటించారని, అది ఒక చీకటి యుగమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, బిజెపి స్టేట్ స్పో క్ పర్సన్ సంగప్ప లు పేర్కొ న్నారు. ఎమర్జెన్సీ.. ఓ చీకటి యుగమని అప్పుడు జరిగిన విషయాలను గుర్తు చేశారు. జూన్ 25 ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సందర్భంగా నిర్మల్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రజలతో, మేధావులతో సమా వేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడు తూ" 1975 జూన్ 25 న అప్పటి దే శ ప్రధాని ఇందిరా గాంధీ అత్య వసర పరిస్థితి విధించినప్పు డు ప్రజాస్వామ్య వాదుల్ని , ప్ర తి పక్ష పార్టీ నేతలను అత్యం త క్రూరంగా వేధించారని తెలి పారు. మన దేశంలో రాజ్యాంగ మే అత్యుత్తమమైనదని,ప్రజా స్వామ్య విలువలున్న భారత దేశంలో రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేశారని, జూన్ 25 ను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొన్నారు. అది దేశ చరిత్రలో నే చీకటి యుగమన్నారు. ఎ మర్జెన్సీకి వ్యతిరేకంగా భారతీ య జన సంఘ్, ఆర్ఎస్ఎస్ నేతలు ముందుండి పోరాటం చేశారని, దీంతో నియంతృ త్వం పై ప్రజాస్వామ్యం విజ యం సాధించిందని పేర్కొన్నా రు. ఎమర్జెన్సీతో ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేసి, చరిత్రను ఏమర్చే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీనీ ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ హీరో లకు నివాళులు అర్పించారు. అత్యవసర పరిస్థితులను ఎదు రించి,ప్రజాస్వామ్యం కోసం పో రాడిన ఎమర్జెన్సీ హీరోలకు బీ జేపీ నేతలు నివాళులు అర్పిం చారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకం గా పోరాడిన మహనీయులం దరికీ దేశం సెల్యూట్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూ మయ్య, మాజీ జిల్లా అధ్యక్షు లు అంజు కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సామ రా జేశ్వర్ రెడ్డి, మెడిసిమ్మె రాజు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఒడి సెల అర్జున్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు రజిని వైద్య, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీ క్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు దశర థ్ పోశెట్టి, ఆదేపు సుధాకర్ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, బరుకుంట నరేందర్ నాయ కులు తదితరులు పాల్గొన్నా రు.



## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 25 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరిం చుకుని అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. నిర్మల్ పట్టణంలోని శివాజీ చౌక్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలపై వ్యతిరేక నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్ మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితమవకుండా వారిలో చైతన్యం కల్గించాల్సిన అవ సరం ఉందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్కారీ శాఖ సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం పునరు ధ్దరించాలి

**బజార్ హత్నూర్ బిజెపి నాయకుల వినతి**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):** టెంబి నుండి బజార్ హత్నూర్ ఆదర్శ పాఠశాల వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బజార్ హత్నూర్ మండల బిజెపి నాయకులు బుధ వారం ఆర్టీసీ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. బజార్ హ త్నూర్ మండలం టెంబీ, మం జీరం తండా,దేగామా, జాతర్ల, బజార్ హత్నూర్ నుండి బజార్ హత్నూర్ ఆదర్శ పాఠశాల కు దాదాపు 150 మంది విద్యా ర్థులు నిత్యం ప్రయాణం చేస్తుం టారని వారి సౌకర్యార్థం టెంబీ నుండి బజార్ హథ్నూర్ వరకు యధా విధిగా బస్సు నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్ర మంలో బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, బిజెపి నాయ కులు సొంటకే గజానంద్, మేకల వెం కన్న, కొత్త శంకర్, నానంరమణ, బొడ్డు భోజారెడ్డి, గండ్లర మేష్ పాల్గొన్నా రు.

## కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ చీకటి దశగా మిగిలి పోతుంది

**బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):** భారత చరిత్రలో ప్రధాని ఇంది రా గాంధీ హయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ చీకటి దశగా మిగిలిపోతుందని ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్లు అన్నారు. సంవిదాన్ హత్య దివాస్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్య కర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు, అప్పటి ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై చర్చించారు. అప్పటి ప్రధాని ఇంది రాగాంధీ నియంతృత్వ ధోరణి ని ప్రదర్శిస్తూ దేశంపై ఎమర్జె న్సీని విధించడం ద్వారా ప్రజా స్వామ్య ఆత్మను గొంతు నులిమి చంపేశారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయ కులు బ్రహ్మానందం, వేణు గోపాల్. గంగారెడ్డి, చంద్ర విజ య్, సంతోష్ రెడ్డి, మాధవరావు, చిలుకూరి జ్యోతి రెడ్డి, ఆకుల ప్రవీణ్, పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎఫ్ఓ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్ 25 ( ప్రజాజ్యోతి ):** ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్‌కి అదనపు బాధ్యతలు స్వీకరించిన ఉట్నూర్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ రేవంత్ చంద్ర బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అటవీ శాఖకు సంబంధించిన పలు కీలక అంశాలు, జిల్లాలో అటవీ సంరక్షణ, వనమహోత్సవం, వన్యప్రాణుల సంరక్షణ తదితర అంశాలపై చర్చించారు.

## మతిస్థిమితం లేని మహిళపై ఔదార్యం చూపిన అంగన్వాడీలు



**ఖానాపూర్ జూన్ 25 (ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలో గత కొంతకాలంగా మతిస్థిమితం లేని మహిళ సంచరిస్తుంది అయితే బుధవారం ఆ మహిళ బట్టలు లేకుండా రోడ్డుపై కనిపించడంతో సాటి మహిళను అంగన్వాడీలు ఔదార్యం చూపి కొత్త బట్టలు కట్టించారు దీంతో పట్టణ ప్రజలు చందు రాణి,వరలక్ష్మి అంగన్వాడీలకు కృతజ్ఞతను చాటారు

## కేంద్ర ప్రభుత్వం పథకాల ద్వారా గిరిజనుల అభివృద్ధి

*గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్*



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం పథకాల ద్వారా గిరిజనుల అభివృద్ధి కి కృషి చేస్తున్నామని గిరిజన అభివృ ద్ధి అధికారి జనార్ధన్ స్పష్టం చే శారు.ప్రధానమంత్రి జన్ మన్, ధర్తీ ఆబ, జన జాతీయ గ్రామీ ణ ఉత్కర్ష్ అభియాన్ (జుగా) పథకాల ద్వారా పీవీటీజీ గిరి జనుల అభి వృద్ధికి చర్యలు తీ సుకుంటున్నామని, గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ అన్నారు. శుక్రవారం కేంద్ర ప్ర భుత్వం చేపట్టిన ప్రధానమంత్రి జన్ మన్, జుగా పథకం ద్వా రా పీవీటీజీ గిరిజనుల అభి వృద్ధికి ప్రణాళికలు రూపొందిం చామన్నారు. పీవీటీజీ, ఇతర గిరిజన సామాజిక వర్గాలకు గ్రామాల్లో ఇండ్లు, తాగునీరు, విద్యుత్, రోడ్లు, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, మత్స్య సం పద, పశు సంపద, సెల్ టవర్ల నిర్మాణం తదితర సదుపాయా లు ఏర్పాటు చేస్తామన్నారు. మొబైల్ వాహనాల ద్వారా వై ద్య సేవలు, రక్త పరీక్షలు నిర్వ హించి వ్యాధులు నిర్ధారించి చికిత్స అందించారు. ఆదిలా బాద్ జిల్లా ఇంద్రవెల్లి మండ లంలోని హార్కాపూర్ గిరిజన గ్రామాల్లో ప్రధానమంత్రి జుగా ద్వారా శిబిరాలు ఏర్పాటు చేసి ఆధార్ నమోదు, కులధ్రువీక రణ పత్రాలు, బ్యాంకు ఖాతా లు, రేషన్ కార్డులు, జాబ్ కార్డు లు ఇస్తామని తెలిపారు.

## రాజశేఖర్ మృతికి కారణమైన
# రాచకొండ కృష్ణ దంపతులను అరెస్టు చేయాలి

*చట్టం ప్రకారంగా శిక్షించాలి*
*ఆయన కుటుంబానికి న్యాయం చేయాలి*
*జిల్లాలో ఫర్టిలైజర్, వివిధ కిరాణా షాపుల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి*
*భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ*




**వాంకిడి,జూన్ 25( ప్రజా జ్యోతి):** పెంచికల్ పేట మండలం అగర్ గూడ గ్రామానికి చెందిన రాజశేఖర్ తన యజమాని వేధింపులు తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఆయన మృతికి కారణమైన రాచకొండ కృష్ణ దంపతులపై చర్యలు తీసుకోవాలని, కృష్ణ తోపాటు ఆయన భార్యను కూడా అరెస్టు చేయాలని అదేవిధంగా జిల్లాలో ఫర్టిలైజర్ వివిధ కిరాణా షాపుల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్ గొడిసెల కార్తీక్ అన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ కుటుంబం నిరుపేద కుటుంబమని కుటుంబం గడవడం కోసమే వాసవి ట్రేడర్స్ (ఫర్టిలైజర్ షాప్ )లో పనిచేస్తున్నాడని అన్నారు. తన అవసరం నిమిత్తం , తన చెల్లి డెలివరీ ఖర్చులకోసం పదివేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడని, చెల్లి హాస్పిటల్ లో ఉంటే తను కూడ తోడు ఉన్నాడని కానీ యాజమాని క్రిష్ణ దంపతులు పనికి రాలేదని పేరుతో వేధించడం చాలా దారుణమని అన్నారు. రాజశేఖర్ తల్లితో సైతం ఫోన్ లో తిడుతూ మాట్లాడారని, చివరకు రాచకొండ కృష్ణ దంపతులు చెప్పుతో సైతం కొట్టారని మృతుడు తన వాంగ్మూలంలో తెలిపారని అన్నారు. కృష్ణను రిమాండ్ చేసినట్టుగా వార్తలు వస్తున్నాయి, కానీ అదేవిధంగా ఆయన భార్యను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రెండు రోజులలో ఆస్పత్రి ఖర్చులు దాదాపు 5 లక్షల అయ్యాయని, కేవలం ఇతని మీద ఆధారపడే ఆ కుటుంబం ఉందనీ అన్నారు.కావున యజమాని నుంచి 25 లక్షల రూపాయలు, 5 ఎకరాల భూమి నష్టపరిహారం గా ఇప్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలో వివిధ షాపులు మరియు కిరాణా షాపులు ఫర్టిలైజర్ షాపులలో చాలామంది నిరుపేద యువకులు పనిచేస్తూ ఉంటే యాజమాన్యులు ఆ యువకుల పైన అనేక మానసిక ఒత్తిడికి గురిచేసి ఆర్థికంగా దెబ్బ కొడుతున్నారని షాప్ లో పనిచేసే యువకులను యాజమాన్యులు బూతులు తిస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు, అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో జిల్లాలో ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, వర్కర్స్ కూడా ధైర్యం చెప్పే విధంగా కౌన్సిలింగ్ లు నిర్వహించాలని సూచించారు.

## నేటినుంచే పవిత్ర ఆషాఢమాస ప్రారంభం

**వారాహి అమ్మవారి నవరాత్రులు ప్రారంభం**

**వ్యాస భగవానుడు జన్మించిన విశిష్టమైన మాసం**

**సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్ 25 (ప్రజాజ్యోతి):** చంద్రుడు పూర్వాషాఢ, లేదా ఉత్తరాషాఢ నక్షత్రానికి పౌర్ణమి రోజు దగ్గరగా ఉండటం చేత ఈ మాసానికి ఆషాఢమాసమని పేరు. గురు పూజలకు, మహా విష్ణువును పూజించడానికి, మరియు శక్తి స్వరూపిణి అయినటువంటి అమ్మవారు వారాహి అమ్మవారిని ఆరాధనలకు ప్రాధాన్యత ఉన్న మాసం ఆషాఢమాసమనీ. శ్రీ మహా విష్ణువు యోగ నిద్రలోకి ఏకాదశి రోజు జారుకోవడం చేత ఈ మాసంలో వచ్చే దేవశయన ఏకాదశికి ఎంతో ప్రాధాన్యత ఉందని శ్రీ వేణుగోపాల స్వామి ప్రధానార్చకులు ,కోరుట్ల బ్రాహ్మణసంఘ గౌరవాధ్యక్షులు శ్రీ మాన్ సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు తెలిపారు. ఈ మాసంలో పౌర్ణమి రోజు గురుపూజలకు గురు ఆరాధనలకు ఎంతో ప్రాధాన్యత ఉంది అన్నారు. వ్యాస పౌర్ణమిని గురు పూర్ణిమ లేదా ఆషాఢ పూర్ణిమగా జరుపుకుంటారని. అంతటి విశేషం ఉన్నది కాబట్టే ఈ మాసానికి అత్యంత ప్రాముఖ్యత లభించిందని సేనాపతి ప్రవీణ్ తెలిపారు. ఆషాఢ పూర్ణిమ రోజు వేద వ్యాసుల వారిని పూజించి, వ్యాసుల వారు అందించినటువంటి మహాభారతం, భగవద్గీత,శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము అలాగే అష్టాదశ పురాణాలు వంటివి ఏదో ఒకటి చదువుకుని వ్యాసుల వారిని పూజించడం చేత విశేష పుణ్యఫలం లభిస్తుందని ఆయన తెలిపారు. ఆషాఢమాసంలో మొదటి తొమ్మిది రోజులు వారాహి అమ్మవారిని పూజించడం మంచిదని ఆయన సూచించారు. వారాహి దేవిని ఈ మాసంలో పూజించిన వారికి బాధలు నశించి శత్రువులపై విజయం కలుగుతుందని. శక్తిస్వరూపిణి అయినటువంటి వారాహి అమ్మవారిని పూజించడం చేత విఘ్నాలు, ఆపదలు తొలగి శత్రువులపై విజయం కలుగుతుందని తెలిపారు. ఆషాఢ మాసంలో చాతుర్మాస దీక్షలు, చాతుర్మాస వ్రతాలు చాలా విశేషమైనవని ప్రవీణ్ కుమార్ ఆచార్యులు తెలిపారు. అందువల్ల ఎవరైతే సన్యాస ఆశ్రమంలో ఉన్నారో వాళ్లు ఆషాఢ మాస శుక్ల పక్ష ఏకాదశి (దీనికే శయన ఏకాదశి అని పేరు) నుంచి కార్తిక మాస శుక్ల పక్ష ఏకాదశి (తొలి ఏకాదశి) వరకు ఈ నాలుగు నెలలు చాతుర్మాస దీక్షలు చేస్తారని తెలియచేశారు.

## ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయం ఎమర్జెన్సీ



**నార్నూర్ జూన్ 25 (ప్రజాజ్యోతి):** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ దేశ చరిత్రలో చీకటి అధ్యాయమని బిజెపి మండల అధ్యక్షులు భిక్కు రాథోడ్ అన్నారు. కళ్ళకు నల్ల రిబ్బన్ కట్టి నిరసన తెలిపారు. 1971 ఎన్నికల్లో ఇంది రాగాంధీ ఉత్తరప్రదేశ్ లోని రాయ్ బరేలి నుంచి ఎన్నికవ్వగా ఇందిరాగాంధీ పై ఓడిపోయిన రాజనారాయణ్ హై కోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు ఇందిరాగాంధీ ఎన్నికలలో గెలు పొం దేందుకు అధికార దుర్వినియోగానికి పాల్ప డ్డరని ఆమె ఎన్నిక చెల్లదని ఆరేళ్ళ పాటు ఎన్ని కల్లో పోటీ చేయొద్దని 1975 జూన్ 12 న హై కోర్టు తీర్పు వెలువరించింది గుర్తుచేశారు దింతో దేశంలోని ప్రతిపక్ష పార్టీ నాయకులూ ఇందిరా గాంధీని రాజీనామా చేయాలనీ డి మాండ్ చేయగా తన పదవి ఎక్కడ పోతుం దోనని 1975 జూన్ 25 అర్ధరాత్రి ఎమర్జెన్సీ విదించిందన్నారు నెలల పాటు ఎమర్జెన్సీ కొనసాగించారని వాజపేయి అద్వానీ మొరార్జీ దేశాయ్ వంటి నాయకులను వంటి వారిని వారెంట్ లేకుండా అరెస్ట్ చేసారని తెలిపారు దాదాపు రెండేళ్లపాటు దేశాన్ని తమ గుప్పిట్లో పెట్టుకొని ప్రజల స్వేచ్చను ఇందిరాగాంధీ పూర్తిగా హరించారని ఆరోపించారు ఈ కార్యక్ర మం లో జిల్లా నాయకులూ చాకుర్కర్ ప్రకాష్ తెలంగరావు వికాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లా సెట్ ప్రవేశ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్

- **బోథ్ విద్యార్థిని రుతిక ప్రతిభ**
- **ప్రశంసించిన పలువురు**



**బోథ్, జూన్ 25 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఎల్మిచి రుతిక లాసెట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. బుధవారం వెలువడిన ఫలి తాల్లో 120 మార్కులకు గాను 85 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. బోథ్ గ్రామానికి చెందిన ఎల్మిచి రాజశేఖర్, దీప ల ఏకైక కుమార్తె రుతిక హైదరాబాద్ లో ఇంటర్మీ డియట్‌లో ఎంఈసీ పూర్తి చేసింది. కాగా న్యాయశాస్త్ర విద్యను అభ్యసించి లాయర్ అవ్వాలనే కృత నిశ్చయంతో చదివి లాసెట్ ప్రవేశ పరీక్షల్లో ఏకంగా రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించింది. ముఖ్యంగా తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, విగ్యాన్ అకాడమీ సహకారం వల్లే మొదటి ర్యాంకు వచ్చిందని రుతిక పేర్కొన్నారు. ఈ సదర్భంగా రుతికకు గ్రామస్తులు, స్నేహితులు పలువురు అభి నందనలు తెలిపారు.

# 44వ జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ వంతెనలు అండర్ పాస్ మార్గంలు నిర్మించి వన్య ప్రాణులను కాపాడాలి


**బోథ్ పర్యావరణ పరిరక్షణ కమిటీ డిమాండ్**

**తెలంగాణ అటవీ, పర్యావరణ మంత్రికి లేఖ ద్వారా విన్నపం**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల పర్యావరణ పరిరక్షణ కమి టీ వన్య ప్రాణులు, జంతు, జీ వజాలం రక్షణ పట్ల తగిన శ్రద్ధ తీసుకొనుటకు 44 వ జాతీయ రహదారిలో చర్యలు తీసుకో వాలని తెలంగాణ రాష్ట్ర పర్యా వరణ, అటవీ శాఖ మంత్రికి విన్నపం చేస్తూ బోథ్ కమిటీ అ ధ్వర్యంలో ఒక బహిరంగ లేఖ ను రాస్తూ ప్రకటనను పత్రికల కు బుధవారం రోజు విడుదల చేశారు.నాలుగు లేన్ల 44 వ జాతీయ రహదారి నిర్మాణం చేసిన సమయంలో అప్పటి అధికారులు, గుత్తే దారులు ప శువుల, వన్య ప్రాణుల సంరక్షణను పరిగణలోకి తీసుకోక పోవడం వల్ల ఆదిలాబాద్ నుం చి నిర్మల్ మీదుగా వెళ్లే మార్గం లో బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద, ఇ చ్చోడ, సీతాగొంది, మేకల గం డి తదితర అటవీ ప్రాంతంలో, రద్దిగా ఉండే ప్రదేశాలలో ఫ్లై ఓవర్ వంతెనల నిర్మాణాలు చేయక పోవటం వల్ల జీవ జం తుజాలం రోడ్డుదాటేప్పుడు ప్రమాదంలకు గురి అయి మర నిస్తున్నాయని బోథ్ పర్యావర ణ పరిరక్షణ సమితి సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.44 వ జాతీయ రహదారి నిర్మాణం జరిగి వన్య ప్రాణులు, జంతుజాలం మొ త్తం తూర్పు, పడమర లుగా విభజించబడి వాటికి స్వేచ్ఛగా తిరిగే వీలులేకుండా పోయింది. మహారాష్ట్రలోని తిప్పేశ్వరం మహారణ్య ప్రాంతంలో పడమర నుంచి తూర్పు వెళ్ళాల్సిన వన్య ప్రాణులు 44 వ హైవే ను ఫ్లైఓవర్ వంతెనలు లేని కారణంగా వెళ్లలేక దక్షిణ దిశకు దారి తప్పి వస్తున్నాయి. ఇక్కడ వాటికి సరి అయిన వాతావరణం లేక వన్య ప్రాణులు తికమక పడుతున్నాయి. గత సంవత్సంర నుండి తిప్పేశ్వరం అటవీ నుంచి దక్షిణ (బోథ్ )వైపు వచ్చిన శార్దూలం ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్, నేరదిగొండ, ఇచ్చోడ సిరిచేల్మా,ఆదిలాబాద్ తదితర అటవీ క్షేత్ర పరిధిలలోనూ, నిర్మల్ జిల్లా సారంగా పూర్ అటవీ పరిధిలలోని పల్లెటూరులలో తిరుగుతూ పశువులను హతమార్చటం, జనాలను పొలాలకు వెళ్లకుండా భయభ్రాంతులకు గురి చేయుటతో పశువుల సంతతి నశించుతోందని, అట్లనే వ్యవసాయం పనులు కుంటూ పడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా నుంచి ఖానాపూర్ వెళ్లేప్పుడు రోడ్డు విస్తరణ పనులు జరుతున్నవి. 61 వ జాతీయ రహదారి పనులు విస్తరణ చేస్తున్న క్రమంలో 40 కిలోమీటర్ల దూరంలో మూడు నుంచి నాలుగు, ఐదు చోట్లా ఫ్లైఓవర్ వంతెనలు చేపట్టారు. ఇంకా కొన్ని రోజులలో అవిపూర్తి కావస్తున్నాయి. ఆ మాదిరిగా 44 వ జాతీయ రహదారిలో చేపట్టక పోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. అప్పటి అధికారుల దూరదృష్టి లోపమో లేక ఈ ప్రాంతం వారి దురదృష్టమో కానీ, రద్దిగా ఉండే రహదారిలో ఇలాంటి సౌకర్యం లేకపోవడంఆందోళన కల్గిస్తున్నదని పర్యావరణ కమిటీ అసంతృప్తి గా ఉంది. అందుకని తెలంగాణ రాష్ట్ర అటవీ %�橋% పర్యావరణ మంత్రి చొరవ తీసుకొని వన్య ప్రాణులకు, ఈ ప్రాంతం వారికి రక్షణ కల్పించాలని కోరుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో కూడా తిప్పేశ్వరం అటవీ నుంచి పులులు తరలి వస్తున్నవి. ఫ్లైఓవర్ వంతెనలు, అండర్ పాస్ వంతెనలు తక్షణమే నిర్మాణం కోసం ప్రభుత్వం చర్య తీసుకొనున్నట్లు మంత్రి చొరవ తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు దివాకర్ రెడ్డి, కార్యదర్శులు ఎం. మురళీధర్, రావుల గణపతి, బి. సంజీవ్, కే. గంగాధర్, కే. శివయ్య,బి గంగాధర్లు మంత్రికి వినతి చేసిన వారిలో ఉన్నారు.

# డాక్టర్ కార్తీక్‌ను సన్మానించిన సోనాల మండల నాయకులు



**బోథ్,జూన్ 25 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ కార్తీక్ ను సోనాల కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనీష్ గుడాల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యం ఆరోగ్య సేవలు అందించిన ఆదిలాబాద్ జిల్లా ప్రముఖ యురాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ కార్తీక్ సేవలను గుర్తించి, తను చేసిన 1500 పై చిలుకు ఆపరేషన్ లు విజయవంతం గా పూర్తి అయినా సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అభినందనీయమని తెలిపారు. అలాగే మీ సేవలు ఆదిలాబాద్ జిల్లా గ్రామీణ నిరుపేదలకు అందరికి మరింత చేరువవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో పి ఎ సి ఎస్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, నియోజకవర్గ బీసీ సెల్ జూంగాల భోజన్న, చెట్లపెల్లి సుదీర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ అప్పగింత

**వాంకిడి జూన్ 25( ప్రజా జ్యోతి ):** కొమరం భీం జిల్లా వాంకిడి మండల కేంద్రానికి చెందిన అహ్మద్ ఖాన్ తన వివో ఎక్స్ 50 మొబైల్ పోగొట్టుకోగా, వాంకిడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ను గుర్తించి బాధితుడికి బుధవారం అప్పగించారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ మాట్లాడుతూ మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయాలని, తద్వారా మొబైల్ ట్రేస్ అయ్యే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.




# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**రామకృష్ణాపూర్, జూన్ 25,(ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ 14వ వార్డులో రూ. 28 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్, డ్రైనేజ్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, ఓపెన్ జిమ్ నిర్మాణ పనులకు బుధవారం రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డా.వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. అనంతరం ఫ్లైఓవర్ వద్ద రూ. 15 లక్షలతో నిర్మించిన మెట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బొగ్గుగని కార్మికులంటే కాకా వెంకటస్వామికి అమితమైన మమకారం ఉండేదని అన్నారు. కేంద్రమంత్రిగా ఆయన హయంలో నష్టాల్లో ఉన్న సింగరేణిని మూసివేయాలన్న ఆలోచనల మధ్య, అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావుతో చర్చించి ఎన్టీపీసీ ద్వారా రూ.400 కోట్లు రుణం ఇప్పించి సంస్థను గట్టెక్కించి లక్షలాది కుటుంబాలకు బాసటగా నిలిచారని పేర్కొన్నారు. కార్మికుల కృషి, క్రమశిక్షణ వల్లన సింగరేణి సంస్థ లాభాల బాటలోకి వచ్చిందని కానీ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సంస్థ అభివృద్ధికి అండగా నిలవలేదన్నారు. ఇప్పుడు కొత్త గనులు, కొత్త ఉద్యోగావకాశాలు తెచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వ టెండర్లలో నేరుగా పాల్గొనేందుకు అవసరమైన విధాన పరమైన మార్పులు తీసుకువస్తానని, తెలంగాణలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థను కాపాడటం మన బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# 29 లోగా రేషన్ బియ్యం తీసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్**

**కొమురం భీమ్ జిల్లా ప్రతినిధి జూన్ 25 (ప్రజా జ్యోతి ):** కొమురం భీం జిల్లాలో గల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందిస్తున్న 3 నెలల రేషన్ సన్నబియ్యంను 29లోగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి రేషన్ కార్డు దారులకు ఉచితంగా రేషన్ సన్న బియ్యంను అందిస్తుందని, రేషన్ కార్డుదారులు ఈ నెల 29వ తేదీలోగా తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 41 వేల 904 రేషన్ కార్డు దారులు ఉన్నారని, వీరికి 3 నెలలకు గాను 9 వేల 100 మెట్రిక్ టన్నుల బియ్యం జిల్లాకు కేటాయించగా ఇప్పటి వరకు 90 శాతంతో 1 లక్ష 21 వేల 85 మంది కార్డుదారులు బియ్యం తీసుకున్నారని తెలిపారు. మిగిలిన రేషన్ కార్డుదారులు ఈ నెల 29వ తేదీలోగా తీసుకోవాలని, పనుల నిమిత్తం ఆయా ప్రాంతాలలో ఉండే వారికి పోర్టబులటీ సౌకర్యం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఖానాపూర్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా భావండ్లపల్లి నాగభూషణం



**ఖానాపూర్ జూన్ 25 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ పట్టణంలోని స్థానిక విశ్వబ్రాహ్మణ ఆలయంలో, బుధవారం మను,మయ. కుల సంఘ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి ఖానాపూర్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులు భావండ్లపల్లి నాగభూషణం ప్రధాన కార్యదర్శి మల్లెవార్ దేవిదాస్ కోశాధికారి. గూడూరి పోశెట్టి ఉపాధ్యక్షులు ఇమ్మడి భీమేష్ బల్యాల రాజశేఖర్. రావుల వామన్. సహాయ కార్యదర్శి. దానోజు నరసింహచారి. ప్రచార కార్యదర్శి రేపాక శ్రీనివాస్. సలహా సభ్యులు. పడకంటి భీమన్న. బల్యాల రమేష్, ఎల్డి రవి. మాలెపు రాజశేఖర్. పాలిక్ శ్రీనివాస్. సులను ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు తెలిపారు. అధ్యక్షులు నాగభూషణ్ మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని, కుల సంఘ సభ్యులను కలుపుకొని అభివృద్ధి పథంలో నడుస్తానని అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్ర జలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త అన్నా రు. బుధవారం ఉదయం గుడి హత్నూర్ మండలం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందు తున్న సేవల వివరాలను అడిగి తెలు సుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాల పనితీరు, రికార్డులను ప రిశీలించారు. ఆరోగ్య కేంద్రం చుట్టు పరిసరాలను పరిశీలించి అపరిశుభ్రత లేకుండా చూ డాలని పంచాయతీ సెక్రెటరీకి తెలిపారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏమైన రిపేర్స్ ఉంటే డిఈ అధికారికి తెలపాలని సూచించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి



- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ముగ్గురు ఏఎస్ఐ లకు ఎస్సై లుగా పదోన్నతి
- భుజాలపై స్టార్ చిహ్నాన్ని అలంకరించి అభినందించిన జిల్లా ఎస్పీ
- కానిస్టేబుల్ శిక్షణ నుండి అన్ని పదోన్నతులలో కలిసి ఉన్న ముగ్గురు మిత్రులు, ఉద్యోగ సహచరులు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):** పదోన్నతితో బాధ్యతలు మరిం త అధికమవుతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ తెలియజేశారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు ఏఎస్ఐ లకు ఎస్ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వా నించి వారి భుజాలపై స్టార్ చిహ్నాన్ని అలంకరించి ముగ్గురికి అభినందనలు తెలియజేశారు. ఎస్సైలుగా పదోన్నతి పొందిన ఆనంద సమయంలో మరింత ఉత్సాహంతో కేటాయించిన వి ధులను క్రమం తప్పకుండా, మరింత కృత నిశ్చయంతో నూతన పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయంగా ఉండే విధం గా విధులను నిర్వర్తించాలని తెలిపారు. పదోన్నతి పొందిన ముగ్గురు అధికారులు ఎన్ ము కుందరావు,ఆదిలాబాద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ప్రస్తుతం ఎస్సైగా పదోన్నతి పొం దడం జరిగింది. ఎండి యూనుస్, ప్రస్తుతం మావల పోలీస్ స్టే షన్ లో ఏఎస్ఐగా విధులు ని ర్వర్తిస్తూ ఎస్సైగా పదోన్నతి పొందారు. ఎండి హారుణ్ అలీ ఖాన్ రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తు ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ ముగ్గురు అధికారులు పోలీసు కాని స్టే బుల్ గా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టిన సందర్భం నుండి ఇప్పటివరకు అన్ని పదోన్నతులు అనగా కానిస్టేబుల్ 1985 లో, హెడ్ కానిస్టేబుల్ 2011లో, ఏఎస్ఐ 2016లో పదోన్నతి పొందారు. ముగ్గురు మిత్రులు కానిస్టేబుల్ నుండి ఎస్సై వర కు ఒకే స్థాయిలో ఒకేరోజు పదో న్నతి పొందుతూ ఉండటం విశేషం. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీని వాస్, డిసిఆర్బి సిఐ జి గుణ వంత రావు, సిసి కొండ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 25 ( ప్రజాజ్యోతి ) :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను తెలంగాణ గజిటెడ్ఆఫీసర్స్ అసోసియేషన్ నిర్మల్ జిల్లా కార్యవర్గం బుధవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసింది. సీసీఎల్ఏ ఇచ్చిన జీవో మేరకు అసోసియేషన్ భవనం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని వారు కలెక్టర్ ని కోరారు. అసోసియేషన్ ప్రతినిధుల వినతి అంశంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కు టీజీఓస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డా. పి. జి. రెడ్డి, జిల్లా కార్యదర్శి ధాత్రికా రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సుధర్షన్, పబ్లిసిటీ సెక్రటరీ విష్ణువర్ధన్, ఆఫీస్ సెక్రటరీలు రాజమల్లు, క్రాంతి కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ వినోద్ కుమార్, ఈసీ సభ్యులు శ్రీహరి, జీవరత్నం పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై ర్యాలీ




**ఖానాపూర్ జూన్ 25(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. నిర్మల్ పట్టణంలోని శివాజీ చౌక్ నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలపై వ్యతిరేక నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్ మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల వైపు ఆకర్షితమవకుండా వారిలో చైతన్యం కల్గించాల్సిన అవసరం ఉందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్కారీ శాఖ సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో రాష్ట్ర క్రీడల ఎంపిక పోటీలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్25 , (ప్రజాజ్యోతి):** రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయడానికి బుధవారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ ఎంపిక పోటీలలో మొత్తం 46 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 9 క్రీడా విభాగాలలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జూలై 1 నుండి హైదరాబాద్ హకీంపేట్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడల కోసం ఎంపిక చేసినట్లు డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు శ్రీకాంత్, పెటా సెక్రటరీ భోజన్న, ఎస్జిఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పీడీలు, పీఈటీలు, విద్యార్థులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా

## జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు

*జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగం గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించిన పోలీస్ అధికారులు*

*జిల్లా ప్రజలు, యువత ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి సమాజాన్ని అందిద్దాం*

*జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్*



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 25 ( ప్రజా జ్యోతి):** మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా కొమరం భీమ్ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలనకై జిల్లా ప్రజలు, యువత కృషి చేయాలనీ ఎస్పీ పిలుపునిచ్చారు. భావితరాలకు మంచి సమాజాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో జూన్ 26 యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని, వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, వాటి వల్ల కలిగే నష్టాల గురించి జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాల కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు యువత మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలను గుర్తెరగాలని మత్తులో జీవితాలకు చిత్తవుతాయని గుర్తించాలని అన్నారు జిల్లాలో ఎవరైన గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను వినియోగించిన అక్రమ రవాణా చేసినా వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే 1908 లేదా 8712670551 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఎస్పీ తెలియజేశారు.

# వికలాంగ విద్యార్థుల కోసం

## ఐటిడిఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో ప్రేరణాత్మక చిత్రం "సితారే జమీన్ పర్" ప్రత్యేక ప్రదర్శన





**ఆదిలాబాద్, బ్యూరో జూన్ 25, (ప్రజా జ్యోతి):** ఐటిడిఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న "వికాసం పాఠశాల" అంధులు, మౌనవికులు, చల న వికలాంగులు, ఆటిజం ఉన్న ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన పాఠశాల వారు ఒక హృద్య మైన, స్ఫూర్తిదాయకమైన కా ర్యక్రమంలో బుధవారం భాగ స్వాములయ్యారు. ఈ సంద ర్భంగా ఇటిడిఏ ఉట్నూర్ ప్రాజె క్ట్ అధికారి ఖుష్బూ గుప్తా ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో "సితారే జమీన్ పర్" అనే ప్రేర ణాత్మక బాల చిత్రం ప్రత్యేక ప్ర దర్శన ఏర్పాటైంది. ఈ చిత్రం ప్రత్యేక అవసరాల గల విద్యా ర్థుల మనోభావాలను, సృజనా త్మకతను, వారి లోతైన ప్రపం చాన్ని స్పృశించే విధంగా రూ పొందించబడింది. ఈ చిత్రాన్ని వికాసం పాఠశాల విద్యార్థు ల తో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కలిసి వీక్షిం చారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ "ఇలాం టి చిత్రాలు సమాజంలో ప్రత్యే క అవసరాల గల పిల్లల పట్ల మరింత సహానుభూతి, అవగా హనను పెంపొందిస్తాయని,ఇది కేవలం వినోదాత్మక అనుభవం మాత్రమే కాకుండా, విద్యార్థు లు, ఉపాధ్యాయులు, సిబ్బంది వంటి ప్రతి ఒక్కరిలో మానవీ యత, అవగాహన, పరస్పర సంభాషణకు దారితీసే మార్గంగా నిలుస్తుంది" అని తెలిపా రు. ఈ కార్యక్రమంలో మొత్తం 539 మంది విద్యార్థులు, ఆశ్ర మ పాఠశాల బాలురు, బాలిక లు పాల్గొన్నారు. అదనంగా ఆదిలాబాద్ ఏటిడిఓ, పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పా ల్గొన్నారు. ఇటిడిఏ ఉట్నూర్ తరఫున ఇలాంటి కార్యక్రమా లు నిరంతరం నిర్వహిస్తూ ప్ర త్యేక అవసరాల గల విద్యార్థు ల జీవితాల్లో మార్పు తీసుకు రావడమే తమ ప్రధాన లక్ష్య మని నిర్వాహకులు తెలిపారు.